క్లుప్తంగా

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అశోక్‌యాదవ్



పసుల అశోక్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పసుల అశోక్‌యాదవ్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో అశోక్ యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుజవన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆదేశానుసారం మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి, బంటు బద్రి, మట్టపల్లి సురేష్, తుంగతుర్తి విద్యాసాగర్, రేణుగుంట్ల రాజలింగం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



శ్రావ్య

సూర్యాపేట రూరల్ : నవంబర్ 14న మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో టోర్నమెంట్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలెంల విద్యార్థిని బొౖరాజు శ్రావ్య ఎంపికై నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెల్లా ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదాద్రి జిల్లా అనాజిపురం పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సెలక్షన్స్‌లో ఆమె పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా టీమ్‌కు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు అన్నదానం చేస్తున్న అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్‌కుమార్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్‌కుమార్‌రెడ్డి కుమారుడు యాస అద్వయ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బాషా నాయక్ తండాలోని స్నేహ నిలయం వృద్ధాశ్రమంలో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. అలాగే పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అక్షర ఫౌండేషన అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, దండ శంకర్‌రెడ్డి, సిస్టర్ మేరీ, పాపయ్య, బాణాల నారాయణరెడ్డి, యాస శృతి, విప్లవరెడ్డి, గౌతమ్‌రెడ్డి, అక్షయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్యక్షేత్రంలో పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీర హనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, కర్నాటి నాగేశ్వర్‌రావు, కక్కిరేణి చంద్రశేఖర్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

మునగాల : మునగాల మండలంలోని ఆకుపాములలో ఆదివారం బీసీ వర్గానికి చెందిన 30 మంది యువకులు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విలాసకవి రామరాజు, రమేష్, రాజు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి గోపి, పోలంపల్లి అశోక్, వీరేంద్రగౌడ్ పాల్గొన్నారు.

ఈసారి కూడా ఆలస్యమేనా..

- కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనలో వీడని జాప్యం
- గతంలో రెండు సార్లు ఇదే పరిస్థితి

అర్వపల్లి : తుంగతుర్తి శాసనసభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ఇంతవరకు తేలలేదు. వచ్చే నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. కాగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల రెండో జాబితాలో కూడా తుంగతుర్తి అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే తమ అభ్యర్థిని ఇంకా ఎప్పుడు ప్రకటిస్తారోనని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్కంఠతో ఉన్నారు. ఈసారి కూడా గతంలో మాదిరిగానే తమకు నిరీక్షణ తప్పదేమోనని పార్టీ శ్రేణులు ఆవేదన చెందుతున్నారు. కాగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా తిరిగి మూడోసారి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను ప్రకటించగా గ్రామాల్లో ఆపార్టీ విస్తృతంగా ప్రచారం సాగిస్తోంది. గ్రామ



గ్రామాన బీఆర్‌ఎస్ నాయకులు బూతుల వారీగా సమావేశాలు నిర్వహించడంతో పాటు ఇంటింటికీ తిరిగి ప్రచారం సాగిస్తున్నారు. అయితే బీజేపీ అభ్యర్థిగా గతంలో పోటీ చేసిన కడియం రామచంద్రయ్యను తిరిగి ప్రకటించారు. బీఎల్‌ఎఫ్ నుంచి ఈదురు వీరపాపయ్య, ధర్మసమాజ్ పార్టీ నుంచి దాసరి బాలస్వామిలను అభ్యర్థులుగా ప్రకటించగా వారు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర నిరుత్సాహంలో ఉన్నాయి.

2014, 2018 ఎన్నికల్లోనూ..

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన చివరి వరకు ఉత్కంఠగా సాగింది. అప్పుడు కూడా నామినేషన్లకు రెండు రోజుల ముందే అభ్యర్థిని ప్రకటించారు. 2014లో కూడా ఇలాగే కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనలో జాప్యం జరిగింది. నామినేషన్‌కు ఒక్క రోజు ముందే అభ్యర్థిని ప్రకటించేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా నామినేషన్లకు ఒకటి రెండు, రోజుల ముందు ప్రకటిస్తారని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.



తిరుమలగిరిలో ఆదివారం జరిగిన సమర శంఖారావం సభలో పాల్గొన్న ప్రజలు



సభావేదికపై కళాకారుల ప్రదర్శన



సభా ప్రాంగణంలో అభిమానుల కేరింతలు



ఓట్లడిగే హక్కు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు లేదు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

సూర్యాపేట రూరల్ : ప్రజలను ఓట్లడిగే నైతిక హక్కు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు లేదని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం రామన్నగూడెం, సపావత్ తండా, యర్కారం, రత్నాపురం, సోలిపేట, రేఖ్యాతండా, ఆక్యతండా, పిన్నాయిపాలెం, రామచంద్రాపురం, రత్నపురం తదితర గ్రామాల్లో ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలను మోసం చేసిన పార్టీలని అన్నారు. 2014, 2018 శాసనసభ ఎన్నికల్లో రెండు సార్లు కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉప్పు శ్రీనివాస్, మండల నాయకులు మొండికత్తి శివాజీ, బోర రమేష్, ఆరూరి రమేష్, ఆరాల సైదులు, మున్నా నాయక్, జయరాం, చింత సుమన్, మోదాల రమేష్, మాదా చిన లక్ష్మయ్య, మట్టపల్లి రామచంద్రు, రాజేందర్, జలగం రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అరాచక మూకల దాడిని ఖండిస్తున్నాం

మద్దిరాల : సామాన్య ప్రజలపై బీఆర్‌ఎస్ అరాచక మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కిషోర్ ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ పథకాల పైన ప్రశ్నించిన సీపీఎం మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవితపై బీఆర్‌ఎస్ అరాచక మూకలు దాడి చేయడంతో ఆదివారం ఆమెను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించిన దళిత మహిళపై బీఆర్‌ఎస్ నాయకులు దాడి చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, వీరబోయిన రవి, కల్లెపల్లి భాస్కర్, పాల్వాయి కవిత, దీకొండ ఉపేందర్, పోలోజు సైదులు, బద్దం వెంకట్‌రెడ్డి, కన్నె వీరయ్య, యల్లయ్య, నర్సయ్య, చంద్రయ్య, హనుమంతు, వెంకన్న, రంగయ్య, సోమయ్య, మల్లారెడ్డి, రాంమూర్తి, నారాయణ, బ్రహ్మాచారి, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



గోరెంట్లలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూర్యాపేట : రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి ఉన్నత పాఠశాల 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్య నేర్పిన ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలువాలనంద కిషోర్, షేక్ జహీర్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, డాక్టర్ రవీందర్, యండీ షరీఫ్, కొణతం జగన్‌రెడ్డి, రహీమ్, స్రవంతి, యోగిత, విజయలక్ష్మి, రమ్య, ఆర్.కల్పన, శ్వేతా, రాచర్ల కల్పన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాల ఘనత కాంగ్రెస్ పార్టీదే

తుంగతుర్తి : తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమలగిరిలో సీఎం కేసీఆర్ సభ ఉండటంతో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఓటమి భయంతోనే బీఆర్‌ఎస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఆయనతో పాటు తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్, రవి, జయంత్, వంశీ ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టు



తిరుమలగిరిలో అరెస్టయిన నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్ సభ సందర్భంగా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ మండల కార్య నిర్వాహక అధ్యక్షుడు ధరావత్ జమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నాయిని కృష్ణ, సజ్జన్ కుమార్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్, నరేష్, బోనగిరి, యశ్వంత్, సాయి, రామకృష్ణ ఉన్నారు.

అర్వపల్లి : తిరుమలగిరిలో సీఎం కేసీఆర్ సభ నేపథ్యంలో అర్వపల్లిలో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మేకల రాంబాబు, ఎల్గెంల కొమురెల్లి, నాయకులు, తదితరులు ఉన్నారు.

నాగారం : తిరుమలగిరిలో సీఎం కేసీఆర్ సమర శంఖారావం బహిరంగ సభను అడ్డుకోకుండా పోలీసులు ఆదివారం కాంగ్రెస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, కొలిపాక సాయి కుమార్, కన్నెబోయిన నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, అనంతుల సోమేష్, కొమిరెల్లి, రమేష్, శేఖర్, యాకోబు, మహేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.



అర్వపల్లిలో అరెస్టయిన కాంగ్రెస్ నాయకులు



నాగారంలో అరెస్టయిన బీజేపీ నాయకులు

బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



సూర్యాపేట : ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోను వివరిస్తున్న మంత్రి సతీమణి సునీత



చివ్వెంల : ప్రచారం చేస్తున్న నాయకులు



అర్వపల్లి : కొమ్మాలలో..



అర్వపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న చైర్మన్ సురేందర్‌రెడ్డి

సూర్యాపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం సూర్యాపేటలోని 31వ వార్డులో కౌన్సిలర్, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

చివ్వెంల : బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బి.చందుపట్ల, భీమ్లాతండా, మొగ్గయ్య గూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ల క్రిష్ణ, కోడి క్రిష్ణ, నాయకులు పాల్గొన్నారు.

కిషోర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని కొమ్మాలలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, గంగదెరి వెంకటమ్మ, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాసరెడ్డి, గంగదెరి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన సూరారపు గోపాల్, బౌరోజు సతీష్, సూరారపు మహేష్, గాడిపల్లి వెంకటయ్యతో పాటు కొంతమంది ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస రెడ్డి, గంగదెరి శ్రీనివాసు, నాయకులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి

భానుపురి : బహుజనులంతా ఏకమై తనను సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలిపించాలని సూర్యాపేట నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 26వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెడ్ల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఎస్పీకి ఓటు వేస్తే ప్రజలు అరాచక పాలన నుంచి విముక్తి పొందవచ్చని తెలిపారు. నామినేషన్ ఫీజుకు డబ్బులు లేని మంత్రి జగదీష్ రెడ్డి వేలకోట్ల రూపాయలు ఎలా సంపాదించాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అగ్రకులాల పరిపాలన నుంచి విముక్తి పొందాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్డు నుంచి దాదాపు 800 మంది బీఎస్పీలో చేరారు. అలాగే తొమ్మిదో వార్డు సైనికపురి కాలనీలో బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బీఎస్పీ జిల్లా కార్యాలయంలో ఇస్తాళాపురం, ముక్కుడు దేవులపల్లి ఎంపీటీసీ చెరుకు ఇందిర బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి త్వరలోనే బీఎస్పీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగరాజు, జీడి వెంకన్న, పెరుమళ్ల సునీత, గట్టు గోపి, సుర వెంకన్న, రేణుక, మహేష్, శంకర్, సైదులు, రవి, శంకరయ్య, సాయి, విష్ణు, సందీప్, కృష్ణయ్య పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వట్టె జానయ్యయాదవ్


సంక్షేమ పథకాలు ప్రతి గడపనూ తాకాయి

కోదాడరూరల్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపనూ తాకాయని బీఆర్‌ఎస్ కోదాడ నియోజవకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. కోదాడ నియోజవకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారంటీ వారంటీ అంటూ తిరుగుతున్నారని, అప్పుడే ఐదారుగురు ముఖ్యమంత్రులు అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. గోదావరి జలాలను కోదాడ నియోజకవర్గానికి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు.

పలు గ్రామాల్లో వర్షం.. కేంద్రాల్లో తడిసిన ధాన్యం



జాజిరెడ్డిగూడెం సబ్‌మార్కెట్ యార్డులో ధాన్యం రాశుల మధ్య చేరిన నీళ్లు



తుంగతుర్తి : కొత్తగూడెంలోని ఐకేపీలో వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం

అర్వపల్లి : భారీ వర్షంతో అన్నదాతలకు తీవ్రనష్టం వాటిల్లింది. జాజిరెడ్డిగూడెం మండలంలో శనివారం అర్ధరాత్రి దాటాక భారీవర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసి ఉంచిన ధాన్యం తడిసి ముద్దయింది. కోతకు వచ్చిన వరి పంట నేల వాలింది. జాజిరెడ్డిగూడెం మండలంలోని 20 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే రైతులు సుమారు 15 వేల బస్తాల ధాన్యాన్ని పోసి ఉంచారు. అయితే శనివారం కురిసిన వర్షానికి జాజిరెడ్డిగూడెం సబ్ మార్కెట్ యార్డులోని ధాన్యం రాశులు పూర్తిగా తడిసిపోయాయి. జాజిరెడ్డిగూడెంలోని రామన్నగూడెం, కుంచమర్తి, తిమ్మాపురం తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి పోయింది. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని 365, 365బీ హైవేపై పోసిన ధాన్యం కూడా తడిసింది.

తుంగతుర్తి : మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం తడిసింది. గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా నేటికీ కాంటాలు ప్రారంభం కాలేదని రైతులు అంటున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, మద్దతు ధర చెల్లించాలని కోరుతున్నారు.



జాజిరెడ్డిగూడెంలో ధాన్యం రాశుల మధ్య నిలిచిన నీటిని ఎత్తిపోస్తున్న రైతు దంపతులు

ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు

- మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు

అనంతగిరి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం పాలారం, పాలారంతండా, రంగయ్యగూడెంలలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రాన్ని దోచుకుతిన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచారు. ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని నిజాయితీపరులైన నాయకులను అసెంబ్లీకి పంపాలని కోరారు. అనంతరం డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖానాపురం గ్రామానికి చెందిన అలవాల వినయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పద్మావతి పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబు నాయక్, జొన్నలగడ్డ కోటేశ్వరావు, వంగవేటి రామారావు, గరిణె కోటేశ్వరరావు, జెడ్పీటీసీ కొణతం ఉమా, స్వరూపరెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన తండ నర్సయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబాన్ని ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నాయకులు కందుల దశరథరామారావు, చల్లా వేణుధర్‌రెడ్డి, తండ లింగమూర్తిగౌడ్, నిమ్మల లింగయ్య, బూర్గుల రాంబాబు, కుంచం చినరాములు, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం

అనంతగిరి : మండల కేంద్రంలోని కొండపై కొలువై ఉన్న అయ్యప్ప దేవాలయంలో ఏడవ రోజు కూడా నిత్య అన్నదానం నిర్వహించినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఆదివారం సుమారు రెండు వందల మంది అయ్యప్ప మాల ధారులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. మాల ధారులకు నలభై ఎనిమిది రోజుల పాటు ఉచితంగా అన్నదానం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యరసాని రవి, గాదం శ్రీను గురుస్వామి, పాలిక శ్రీను, నల్లచర్ల రామకృష్ణ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు